# వ్యాధులు - వ్యాక్సిన్లు, మందులు

1. ఇటీవల అభివృద్ధి చేసిన ఆర్టిమిసినిన్ అనే మందు ఏ వ్యాధి చికిత్సలో సమర్థంగా ఉపయోగపడుతుంది?

ఎ) ఎయిడ్స్ బి) క్షయ

సి) మలేరియా డి) డయేరియా

2. కల్తీమద్యం (కల్లు) తయారీకి ఉపయోగించే రసాయనం?

ఎ) క్లోరోక్విన్ బి) డైజోపామ్

సి) బ్రూఫిన్ డి) ఎసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్

3. కాఫీలో కెఫిన్ అనే ఆల్కలాయిడ్ ప్రధానంగా ఏ వ్యవస్థను ఉత్తేజ పరుస్తుంది?

ఎ) నాడీ బి) జీర్ణ

సి) ఎముకలు డి) ప్రత్యుత్పత్తి

4. మొక్కల్లోని ద్వితీయ జీవక్రియా ఉత్పన్నాలైన ఆల్కలాయడ్‌లు సంగ్రహించి వాటి నుంచి వివిధ రకాల మందులు అభివృద్ధి చేయొచ్చు. ఈ ఆల్కలాయిడ్‌ల్లో ఉండే ప్రధాన మూలకం?

ఎ) మెగ్నీషియం బి) ఐరన్

సి) అల్యూమినియం డి) నైట్రోజన్

5. ఆహార పదార్థాల తయారీలో తియ్యదనం కోసం చక్కెరకు బదులు కృత్రిమ తియ్యదనాన్నిచ్చే పదార్థంగా దేన్ని వాడుతున్నారు?

ఎ) ఫ్రక్టోస్ బి) సుక్రోస్

సి) సుక్రలోస్ డి) సాకరిన్

6. చక్కెర కానటువంటి తియ్య దనాన్నిచ్చే పదార్థాలు?

ఎ) సుక్రలోస్ బి) సాకరిన్

సి) ఆస్పర్టేమ్ డి) పైవన్నీ

7. గుండెపోటు (హార్ట్ అటాక్) సమయంలో ప్రాథమికంగా వ్యక్తిని ప్రాణాపాయం నుంచి కాపాడగలిగే ఆస్పిరిన్ రసాయన నామం?

ఎ) పారా అసిటైల్ అమైనో ఫినాల్

బి) ఎసిటైల్ సాలిసిలిక్ యాసిడ్

సి) బ్రూఫిన్ డి) క్లోరోక్విన్

8. యాంటీపైరెటిక్ మందులు అంటే?

ఎ) కండరాల అలసట తగ్గించేవి

బి) నొప్పి తగ్గించేవి

సి) శరీర ఉష్ణోగ్రత (జ్వరంను) తగ్గించేవి

డి) వ్యాకులత  తగ్గించేవి

**9. అనాల్జిసిక్ మందులు అంటే?**

ఎ) జ్వరాన్ని తగ్గించేవి    బి) నొప్పిని తగ్గించేవి

సి) వ్యాకులత తగ్గించేవి

డి) వాపును తగ్గించేవి

**10. రక్తపోటు తగ్గించడానికి మందుగా ఉపయోగించే ఆల్కలాయిడ్?**

ఎ) క్వినైన్    బి) నికోటిన్

సి) రిసర్పిన్    డి) కెఫిన్

**11. కంటి పరీక్షలు నిర్వహించడానికి ముందు కంటిపాప పెద్దది కావడానికి ఏ ఆల్కలాయిడ్‌ను కంటి చుక్కగా వాడుతారు?**

ఎ) క్వినైన్    బి) అట్రోపిన్

సి) రిసర్పిన్    డి) నింబిన్

**12. ప్రపంచంలో మొదటి సారిగా ఏ వ్యాధి నిరోధకతకు వ్యాక్సిన్ అభివృద్ధి చేశారు?**

ఎ) స్మాల్‌పాక్స్ బి) చికెన్‌పాక్స్

సి) కలరా    డి) క్షయ

**13. కింది వాటిలో టాక్సాయిడ్ వ్యాక్సిన్?**

ఎ) క్షయ    బి) పోలియో

సి) టెటనస్    డి) కలరా

**14. మాంసాహారం, బేకరీ పదార్థాల తయారీలో ఫ్లేవర్ పెంచటానికి ఉపయోగించే, నిమ్మ ఉప్పుగా పిలిచే రసాయనం?**

ఎ) ఆస్పర్టేమ్

బి) మోనోసోడియంగ్లుటమేట్

సి) సుక్రోలోస్ డి) ఆర్టిమిసినిన్

**15. సాక్ వ్యాక్సిన్ ఏ వ్యాధి నిరోధకతలో ఉపయోగిస్తారు?**

ఎ) క్షయ    బి) పోలియో

సి) కలరా    డి) ఎయిడ్స్

**16. భారతదేశంలో వ్యాక్సిన్‌లు ఉత్పత్తి చేసే సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఏ ప్రాంతంలో ఉంది?**

ఎ) ఢిల్లీ బి) హైదరాబాద్

సి) పుణే    డి) భువనేశ్వర్

**షెడ్యూల్ 'హెచ్' డ్రగ్**

ఈ మందులనే ప్రిస్క్రిప్షన్ డ్రగ్స్ అంటారు. వీటిని రిజిస్టర్ మెడికల్ ప్రాక్టీషనర్ (ఆర్ఎంపీ) ప్రిస్క్రిప్షన్ ఆధారంగా మాత్రమే అమ్మాలి.

ఈ మందులు ఆర్ఎక్స్ గుర్తుతో లేబుల్ చేసి ఉంటాయి.

ఉదా: యాంటీ బయాటిక్స్, డైజోపామ్.

వీటినే రిస్ట్రిక్టెడ్ డ్రగ్స్ అనికూడా అంటారు.

SAKSHI

17. యాంటీడోట్ మందులు అంటే?

ఎ) జ్వరాన్ని తగ్గించేవి

బి) విషానికి విరుగుడుగా పనిచేసేవి

సి) ఎలర్జీ తగ్గించేవి డి) నొప్పిని తగ్గించేవి

18. మిల్క్ ఆఫ్ మెగ్నీషియా (మెగ్నీషియం హైడ్రాక్సైడ్) ఒక?

ఎ) యాంటీపైరెటిక్ డ్రగ్

బి) యాంటీడోట్

సి) అనాల్జిసిక్ డ్రగ్ డి) యాంటాసిడ్

19. మొదటిసారిగా మలేరియా వ్యాధికి మందుగా ఉపయోగించిన క్వినైన్ ఏ మొక్క నుంచి సంగ్రహించారు?

ఎ) అజాడిరక్టా ఇండికా

బి) సింకోనా అఫిసినాలిస్

సి) అనకార్డియా యాక్సిడెంటేల్

డి) మాంజిఫెరా ఇండికా

20. జన్యు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అభివృద్ధి చేసిన ఇంటర్ ఫెరాన్‌లు ఏ వ్యాధుల చికిత్సలో ఉపయోగిస్తారు?

ఎ) వైరల్ బి) బ్యాక్టీరియల్

సి) జన్యు అనువంశిక డి) పైవన్నీ

21. కింది వాటి జీవసంబంధ కార్సినోజెనిక్ కారకం?

ఎ) బ్యాక్టీరియా బి) వైరస్

సి) ప్రోటోజోవా డి) సాకరిన్

22. ఆంకాలజీ దేని అధ్యయనం?

ఎ) వెంట్రుకల బి) ఎముకల

సి) క్యాన్సర్ డి) కండరాల

23. ఎం.ఆర్.ఐ. అంటే?

ఎ) మాగ్నెటిక్ రికవరీ ఇమేజింగ్

బి) మాగ్నెటిక్ రెజొనెన్స్ ఇమేజింగ్

సి) మెగ్నీషియం రెజొనెన్స్ ఇమేజింగ్

డి) పైవేవీ కావు

24. విన్‌క్రిస్టన్ అనే ఆల్కలాయిడ్ ఏ వ్యాధి చికిత్సలో ఉపయోగిస్తారు?

ఎ) క్షయ బి) ఎయిడ్స్

SAKSHI

సి) క్యాన్సర్ డి) కలరా

**25. నాస్టాక్, అనాబినా అనేవి?**

ఎ) యాంటీ బయాటిక్ మందులు

బి) బయోఫెర్టిలైజర్‌లు

సి) పండ్లనిచ్చే మొక్కలు

డి) అలంకరణ మొక్కలు

**26. పెన్సిలిన్ దేని నుంచి ఉత్పత్తి చేస్తారు?**

ఎ) బ్యాక్టీరియా బి) వైరస్

సి) కుందేలు డి) ఫంగస్

**27. అద్భుత ఔషధం?**

ఎ) టెట్రాసైక్లిన్ బి) పెన్సిలిన్

సి) పారాసిటమాల్ డి) బ్రూఫిన్

**28. టెట్రాసైక్లిన్ అనే యాంటీ బయాటిక్ మందు మొదటిసారి ఏ వ్యాధి చికిత్సలో ఉపయోగపడింది?**

ఎ) కుష్టు బి) కలరా సి) ప్లేగు డి) క్షయ

**29. ప్లేగు వ్యాధి ఏ కీటకం ద్వారా వ్యాప్తి చెందుతుంది?**

ఎ) సాధారణ ఈగలు బి) సీసీ ఈగలు

సి) రాట్ ఫ్లీ డి) సాండ్ ఫ్లై

**30. ఎండమిక్ వ్యాధి అంటే?**

ఎ) వేగంగా వ్యాప్తి చెందే వ్యాధి

బి) ఒక ప్రాంతంలోనే వ్యాప్తి చెందే వ్యాధి

సి) దీర్ఘకాల ప్రభావం చూపే వ్యాధి

డి) అతి తక్కువ కాలం ప్రభావం చూపే వ్యాధి

**31. వేగంగా ఎక్కువ ప్రాంతానికి వ్యాప్తి చెందే వ్యాధి?**

ఎ) అక్యూట్ బి) క్రానిక్

సి) ఎండమిక్ డి) ఎపిడమిక్

**32. మూలథయాన్ అనేది?**

ఎ) యాంటీ బయాటిక్ డ్రగ్

బి) యాంటీ వైరల్ డ్రగ్

సి) ఇన్సెక్టిసైడ్ డి) ఫంగిసైడ్

**33. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాటన్ రిసెర్చ్ ఏ ప్రాంతంలో ఉంది?**

ఎ) న్యూఢిల్లీ బి) నాగ్‌పూర్

సి) రాజమండ్రి డి) కటక్

34. రక్తం గడ్డకట్టకుండా చూసే హెపారిన్ అనే పదార్థం ఏ అవయవంలో తయారవుతుంది?

ఎ) క్లోమం బి) కాలేయం

సి) ఎముకలు డి) మూత్రపిండం

35. 13వ శతాబ్దంలో లక్షలాది మరణాలు (బ్లాక్‌డెత్)కు దారితీసిన కారణం?

ఎ) కుష్టువ్యాధి బి) మలేరియా

సి) ప్లేగు డి) ఎయిడ్స్

36. కింది వాటిలో లేటెక్స్?

ఎ) నికోటిన్ బి) కెఫిన్

సి) రబ్బరు డి) ఐరన్

37. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉంది?

ఎ) న్యూఢిల్లీ బి) చెన్నై

సి) హైదరాబాద్ డి) బెంగళూరు

38. శరీరంలో ఒకసారి నాశనమైతే తిరిగి ఉత్పత్తి జరగని కణాలు?

ఎ) కండర బి) నాడీ

సి) చర్మ డి) ఎ, బి

39. అతి తక్కువ సమయంలో తీవ్రమైన ప్రభావం చూపే వ్యాధి?

ఎ) ఎండమిక్ వ్యాధి

బి) ఎపిడమిక్ వ్యాధి

సి) అక్యూట్ వ్యాధి డి) క్రానిక్ వ్యాధి

40. తామరకు కారణం?

ఎ) బ్యాక్టీరియా బి) వైరస్

సి) శిలీంధ్రం డి) ప్రోటోజోవా

41. బీసీజీ వ్యాక్సీన్ ఏ వ్యాధి నిరోధకతకు ఇస్తారు?

ఎ) క్షయ బి) టైఫాయిడ్

సి) కలరా డి) పైమూడు

42. బిడ్డ పుట్టిన వెంటనే ఇచ్చే మొదటి వ్యాక్సీన్?

ఎ) సాక్ వాక్సిన్ బి) బీసీజీ వాక్సిన్

సి) డీపీటి వాక్సిన్ డి) స్మాల్ పాక్స్ వాక్సిన్‌న్

SAKSHI